


# నవభూమి

జిల్లా అనుబంధం

25 ఏప్రిల్,2025 శుక్రవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


# భూ భారతి చట్టం ద్వారా భూధార్ కార్డులు ఇస్తాం

- ప్రతి సర్వే నంబర్‌కు భూమి పటం జత చేస్తాం
- కొత్త చట్టంతో రైతులకు మేలు జరుగుతుంది
- అవగాహన సదస్సులో పాల్గొన్న భద్రాద్రి కలెక్టర్,వైరా ఎమ్మెల్యే



**జూలూరుపాడు,ఏప్రిల్ 24 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సరికొత్త ఆర్ ఓ ఆర్ 2025 భూ భారతి చట్టం భూ సమస్యలు ఎదుర్కొంటున్న రైతులకు శాశ్వత పరిష్కారం చూపించే ఔషధం లాంటిదని వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ప్రకటించారు.చట్టం పై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో బాగంగా గురువారం మండల కేంద్రం లో జరిగిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ప్రజలను రాచి రంపాన పెట్టి నిరంకుశంగా పరి పాలించిన గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి చట్టంతో రైతుల హక్కులను గుంజుకొని నరకయాతన పెట్టిందని దిక్కు తోచని స్థితిలో అనేక మంది రైతులు అశువులు బాసిన ఘటనలు జరిగాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం కోసం దరణిని బంగాళా ఖాతంలో తొక్కుతామని హామీ ఇచ్చామని,ఇచ్చిన మాట ప్రకారం దాని స్థానంలో భూ భారతి చట్టాన్ని తెచ్చామని దీనితో భూ సంబంధిత సమస్యలకు సత్వర శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు.ప్రజల ఆశీస్సులు సహకారంతోనే రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చామని ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీపై ఉండాలని కోరారు.భూ భారతి కొత్త చట్టం లోని వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకోవచ్చని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు.భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 11 మండలాలలో అవగాహనా సదస్సు లు నిర్వహించామన్నారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి కమతానికి భూధార్ నెంబర్ కేటాయిస్తామని దీని ద్వారా సమస్యను కనుగొనటం తేలిక అవుతుందని అన్నారు.ప్రతి రైతుకూ పాస్ పుస్తకం తో పాటు మ్యాప్ కూడా ఇస్తామన్నారు.ధరణి లో పరిష్కారం కాని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి కొత్త చట్టాన్ని రూపొందించిందని,రైతు భూముల సమస్యలు భూభారతి కొత్త చట్టంతో హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందన్నారు.కొత్త చట్టంలో అనేక అంశాలను పొందుపరిచామని,ధరణి లో నెలకొన్నరికార్డుల తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్,వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్,సాదా బై నామ క్రమబద్ధీకరణ,ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్,రిజిస్ట్రేషన్ పలు అంశాలను పొందుపరిచామన్నారు.భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డుల్లో నమోదు చేయడం జరుగుతుందని,పట్టా పాసు పుస్తకాలలో భూమి పటం,భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థను కొత్త చట్టంలో రూపొందించడం జరిగిందన్నారు.

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు,భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.రెవిన్యూ డివిజనల్ అధికారి జిల్లా కలెక్టర్ ఈ దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ,భూధాన్,అసైన్డ్,ఎండోమెంట్,వక్ఫ్ భూములకు పట్టాలు పొందుతే రద్దు చేసే అధికారం భూ భారతి కొత్త చట్టానికి ఉందన్నారు. భూభారతి కొత్త చట్టం ద్వారా రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.కార్యక్రమానికి ముందుగా భూభారతి కొత్త చట్టంపై ప్రభుత్వం రూపొందించిన వీడియో క్లిప్పింగును ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డి మధు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య,ఏడిఏ నరసింహారావు,జూలూరుపాడు తహశీల్దార్ స్వాతి బిందు,ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్,ఎఫ్ఆర్వో ప్రసాదరావు, ఆర్ ఐ ఆది నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయబాయి,మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్ కుమార్, దొండపాటి శ్రీనివాసరావు(వాసు),వేల్పుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశ్వాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో, వైభవంగా సువర్ణ పుష్పార్చననిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

**ఈనెల 26న ఆలయంలో రుద్రహోమం**

మాస శివరాత్రి సందర్భంగా ఈనెల 26న రుద్ర హోమం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం1:00 గంటల వరకు స్వామివారి కళ్యాణం ఆలయ ఆవరణంలో యాగశాలలో అత్యంత వైభవంగా శాస్త్రోక్తముగా నిర్వహించనున్నారు. కలియుగంలో మానవులకు సంప్రాప్తించే కష్ట, నష్టాముల నుండి విముక్తి కలిగించే మహిమాన్వితమైన హోమం, రుద్రహోమమని పురాణాల ద్వారా తెలుస్తుందన్నారు. ఈ రుద్ర హోమం లో పాల్గొనే వారికి రుద్రుడు( శివుడు) కష్టములు, దారిద్ర్యం, రుణ బాధలు, ఇతర ఇబ్బందుల నుండి విముక్తులను చేసి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలుగుతాయన్నారు. ఈ రుద్ర హోమం లో పాల్గొనే భక్తులు ముందుగా గాని అదే రోజు గాని రూ. 1,516 లను చెల్లించి గోత్ర నామములు నమోదు చేసుకొని హోమంలో పాల్గొన న్నారు. హోమంలో పాల్గొనే దంపతులకు శేష వస్త్ర ప్రసాదము అందచేయనున్నారు. ప్రత్యక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం చేసి హోమం నిర్వహించనున్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 6303408458 ల వారిని సంప్రదించగలరని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు

# నూనె గింజల సాగును ప్రోత్సహించాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో నూనె గింజల సాగును ప్రోత్సహించి సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నూనె గింజల మిషన్ జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 -26 ఆర్థిక సంవత్సరంలో నూనె గింజలు అయినటువంటి వేరుశనగ, సన్ఫ్లవర్, నువ్వులు తదితర సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచి అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నూనె గింజల సాగును పెంచడం ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు.నూనె గింజల సాగును ఇతర పంటల సాగుతో మార్పిడి చేయటం ద్వారా భూమి సారవంతం చేయవచ్చు దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇతర పంటలతో పోలిస్తే నూనె గింజల సాగులో నీరు, ఎరువులు వాడటం తక్కువ మోతాదులో ఉంటుంద ని దీని ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. నూనె గింజల సాగు వ్యయం తక్కువ ఉండటంతో పాటు, చీడ పీడల బెడద తక్కువగా ఉంటుందని కాబట్టి నూనె గింజల సాగు అన్నదాతలకు అన్ని విధాలుగా లాభదాయకమని, పంటల మార్పిడి కింద అందరూ ఈ పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమాసం వేషంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, కెవికె శాస్త్రవేత్త నారాయణమ్మ,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఎన్‌కౌంటర్

## ఐదుగురు మావోయిస్టులు హతం

**చర్ల-నవభూమి:** ములుగు జిల్లాలోని తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు.

మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఉగ్రదాడికి నిరసనగా క్యాండిల్ లైట్,ర్యాలీ

- గౌతమి నగర్ కాలనీవాసులు కొవ్వొత్తి ర్యాలీ
- ఉగ్ర దాడిలో మృతులకు నివాళులు అర్పించిన బారజల కర్మ గార ఉద్యోగులు







**అశ్వాపురం ఏప్రిల్ 24 నవభూమి:** అశ్వాపురం మండలం గౌతమి నగర్ కాలనీలో గురువారం జమ్మూ కాశ్మీర్ లో జరిగినటువంటి ఉగ్రదాడిలో మృతులకు నివాళులర్పిస్తూ ఉగ్రదాడికి నిరసనగా హెవీ వాటర్ ప్లాంట్ అశ్వాపురం గౌతమీ నగర్ కాలనీవాసులు కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్ర దాడుల్లో జమ్ము కాశ్మీర్ పర్యాటకుల మరణం దురదృష్టకరం.వారి మరణం బాధాకరం జమ్ము కాశ్మీర్ పహేల్గావ్ లో ఉగ్రవాదుల దాడి పిరికి పందుల చర్య దేశంలో శాంతి భద్రతల సమస్య ను రెచ్చగొట్టే చర్య ప్రజాస్వామ్య వాదులందరు రాజకీయాలు పక్కన పెట్టీ ఈ చర్యను ఖండించాలి. పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య. మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి జమ్ము కాశ్మీర్ లో టెర్రరిస్టుల మారణకాండ పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో నాశనం చేయాలి.ఈ దాడుల్లో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, శోక తప్తులైన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాండ్యా కేశవరావు, విఠల్ రావు, పెంటి శ్రీను, బెజవాడ వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ కుమార్, కుటుంబరావు, రమేష్ పద్మ, శ్రీదేవి, శారద, స్రవంతి, కరుణ, అనంత, అనిత సునీత,హెవీ వాటర్ ప్లాంట్ అసోసియేషన్ ఎంప్లాయిస్, కార్మికులు, గౌతమి నగర్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సూరారం గ్రామాన్ని సందర్శించిన డిపిఓ చంద్ర మౌళి



**జూలూరుపాడు, ఏప్రిల్ 24 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని సూరారం గ్రామపంచాయతిని గురువారం జిల్లా పంచాయతి అధికారి చంద్రమౌళి సందర్శించారు.పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా జరిగిన గ్రామసభ లో పాల్గొని ప్రసంగించారు.పల్లెలు దేశానికి పట్టుగొమ్మలని గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి అని జాతి పిత మహాత్మా గాంధీ భావించారని ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించటానికి మనమంతా కలిసి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పారిశుధ్యం,పరిశుభ్రత, మౌళిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం ద్వారా అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో ప్రజల చేత ప్రతిజ్ఞ చేపించారు. నిర్మాణంలో ఉన్న పంచాయతి భవనం పనులు పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి తులసీ రాం,పంచాయతీ కార్యదర్శి ఆదూరి హరిబాబు, బానోత్ వీరభద్రం,సీతామహాలక్ష్మీ ప్రజలు పాల్గొన్నారు

## పహల్గాం మృతులకు సంతాపం తెలిపిన బిజెపి



**జూలురుపాడు, ఏప్రిల్ 24 (నవభూమి ప్రతినిధి)-** కాశ్మీర్ లో పహెల్గాం పర్యాటక ప్రాంతంలో సైనిక దుస్తులలో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకుల పై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మందిని బలి తీసుకున్న ఘటనను బి జె పి మండల కమిటీ తీవ్రంగా ఖండించింది.గురువారం మండల కేంద్రంలో మృతుల ఆత్మకు శాంతి కలగాలని అశ్రునివాళి అర్పిస్తూ కొవ్వొత్తుల తో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బి జె పి అనుబంధ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చిలుకూరు రమేష్ మాట్లాడుతూ అమాయకులైన దేశ విదేశాలకు చెందిన పర్యాటకులను హతమార్చడం హేయమైన పిరికి పంద చర్యగా అభివర్ణించారు.పాకిస్థాన్ ప్రోద్బలంతో ఉగ్ర మూకలు రెచ్చిపోతున్నాయి. వాటికి తగిన రీతిలో బుద్ధి చేబుతామన్నారు. గతంలో పాకిస్థాన్ భూ భాగంలోకి వెళ్లి సర్జికల్ స్ట్రైక్ లు చేసినా బుద్ధిరాలేదన్నారు. కుటుంబ సభ్యుల ఎదుట మతం పేరుతో చెలరేగి పోయిన ఉగ్ర మూకలను మోదీ అంతం చేస్తారని అన్నారు. భారత మాతా కు జై అంటూ నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బి జె పి నాయకులు మాదినేని సతీష్,ప్రసాద్,నరసింహా రావు,గోపాల రావు,కిరణ్ తది తరులు పాల్గొన్నారు.


## పాడి కౌశిక్‌రెడ్డికి హైకోర్టులో బిగ్ రిలీఫ్

**హైదరాబాద్, ఏప్రిల్ 24 నవభూమి :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ) తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ఎమ్మెల్యేను అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సోమవారం వరకు కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని న్యాయస్థానం ఆదేశించింది. అయితే ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగించవచ్చని, పోలీసులకు సహకరించాలని హైకోర్టు స్పష్టం చేసింది. క్వారీ యజమాని మనోజ్‌ను రూ.50 లక్షలు ఇవ్వాలంటూ బెదిరించాడంటూ పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు అయ్యింది. మనోజ్ భార్య ఉమాదేవి సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎమ్మెల్యేపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కేసును కొట్టివేయాలంటూ కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పిటిషన్‌పై ఈరోజు (గురువారం) హైకోర్టులో విచారణ జరిగింది. రాజకీయ కక్ష్యల కారణంగానే కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టులో వాదించారు.

# మల్లారం మంచి మనిషి వాసిరెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం







**మణుగూరు ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ఏరియా పినపాక మండలం మల్లారం గ్రామంలో మంచి మనిషిగా పేరున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు (78) వృద్దాప్యంలో ఇటీవల మరణించారు. వారి దశదిన కార్యక్రమం గురువారం మల్లారం వారి స్వగ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామంలో సాంబశివరావు చేసిన మంచి పనులను మరోసారి గుర్తుకు తెచ్చుకుని కొనియాడారు. మంచి మనిషి మనకు దూరం కావడం గ్రామానికి ఎంతో లోటు అని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్యే తో పాటు సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మి ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. వాసిరెడ్డి సాంబశివరావు తినయుడు ప్రకాష్, అల్లుళ్ళు సీనియర్ జర్నలిస్ట్, డబ్ల్యూజెఐ స్టేట్ సెక్రటరీ ఎన్ ఎస్ రావు, కాంట్రాక్టర్ ప్రవీణ్, కూతుళ్లు నారా విజయలక్ష్మి, సిహెచ్ రత్నమాల, కోడలు వాసిరెడ్డి శ్రీదేవి, తమ్ముళ్లు వాసిరెడ్డి శివాజీ, ప్రముఖ టీడీపీ నేత వాసిరెడ్డి చలపతి రావు, వి. నేతాజీ లతో పాటు బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. దశదిన కార్యక్రమానికి హాజరైన టిడిపి నేతలు టిడిపి నాయకులు వాసిరెడ్డి చలపతి రావు అన్న వాసిరెడ్డి సాంబశివరావు గారి దశదిన కర్మలు హాజరై సంతాపం వక్తం చేసిన తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంటు కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు, పినపాక నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణ దొర, మణుగూరు మండల నాయకులు మల్లిడి లోకేష్, ముమ్మన్నేని సత్యనారాయణ, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బచ్చల సుమేష్, పోషం భాస్కర్, పొగాకు వెంకటేశ్వర్లు, మల్లయ్య, మహిళా నేతలు కమురనిషా బేగం, విజయ లక్ష్మి పాల్గొన్నారు

# ఉగ్ర దాడిలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

- రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీామ్ ఖురేషి



**కొత్తగూడెం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** కాశ్మీర్లోని పహల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఇది కేంద్ర ప్రభుత్వం ఒక వైఫల్యం అని గతంలో ఆర్టికల్ 370, నోట్ల రద్దీతో ఉగ్రవాదం అణచివేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇంటిలియన్స్ వ్యవస్థ ఏం చేస్తుందని స్విట్జర్లాండ్ గా పిలువబడే పహాలాగహం పర్యాటక కేంద్రాన్ని వేలాదిమంది పర్యాటకులు వస్తారని తెలిసిన కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని నయీాం ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రవాద దుర్ఘటనలో మరణించిన 28 మంది కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ గాయపడిన 17 మంది త్వరగా కోలుకోవాలని అల్లాను ప్రార్థిస్తూ ఈ దాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలని ఉగ్రవాదాన్ని అణిచివేయాలన నయీామ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు

## సుగుణారావు దంపతులకు సన్మానం



**కొత్తగూడెం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందులో బుధవారం జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభలలో కొత్తగూడెం కి చెందిన ప్రకృతి ఆశ్రమం కో-ఆర్డినేటర్, నాచురోపతి ప్రాక్టీషనర్ సుగుణారావు - శోభారాణి దంపతులను అతిథులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆయన ఆల్టర్నేటివ్ తెరపిస్టుగా, ప్రకృతి వైద్యం, ఆక్యుపంచర్ సైన్స్, ఆక్యుప్రెషర్ థెరపీ, ఖైరో ప్రాక్టీస్ (మర్మకళ) ఆయుర్వేదం మొదలైన వైద్య విధానాల ద్వారా అనేక జబ్బులను తగ్గిస్తుండట మే కాకుండా, వైద్య విధానాలను సాధారణ ప్రజల వరకు చేరవేస్తున్నాడటంతో వారిని సన్మానించారు. సన్మానించిన వారిలో ప్రముఖ ప్రకృతి కవి డాక్టర్ జయరాజు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, డి.ఎస్.పి చంద్రభాను, మాజీ మున్సిపల్ చైర్మన్ డివి, నవభూమి బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్, స్థానిక వైద్యులు రవికుమార్, ప్రముఖ ఆక్యుపంచర్ వైద్యులు అనిల్ కుమార్, అనువంశిక వైద్యులు డాక్టర్ లక్ష్మణ స్వామి, సభ నిర్వాహకులు లింగాల వెంకన్న, బొమ్మెర ముత్యం తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సుగుణారావు మాట్లాడుతూ సన్మానించిన ఇల్లందు సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం వారికి, అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో ఆల్టర్నేటివ్ థెరపీస్ వ్యాప్తిలో మరింత బాధ్యతగా ఉంటానన్నారు

## పద్మశ్రీ వనజీవి రామయ్య కుటుంబ సభ్యులని పరామర్శించిన సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ, శ్రీ చైతన్య చైర్మన్



**ఖమ్మం నవభూమి ఏప్రిల్ 24:** ఇటీవల పరమపదించిన ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు గురువారం శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్-శ్రీ విద్యల సహకారంతో సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ చేతులు మీదుగా నగదు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనజీవి రామయ్య పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన సేవలు భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. చెట్లను మనుషులుగా చూస్తూ వాటిని సంరక్షించడం ఆయన జీవిత ధ్యేయంగా మారిందని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రకృతి పట్ల ప్రేమ, పట్టుదల, త్యాగానికి చిరునామా అన్నారు. వనజీవి రామయ్య మహోన్నత వ్యక్తి అని వారి కుటుంబానికి అండగా నిలవడం మన బాధ్యత అన్నారు

## మంథని జేఎన్‌టియుహెచ్ కళాశాలలో ఆరో రోజు కొనసాగుతున్న సమ్మె

**రామగిరి, ఏప్రిల్ 24 నవభూమి న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లోని 12 విశ్వ విద్యాలయాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జే ఎన్ టి యు హెచ్ జేఎన్టీయూహెచ్ మంథని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కో ఆర్డినేషన్ కమిటి పిలుపు మేరకు నిరవధిక సమ్మెను ఆరో రోజు కూడా కొనసాగించారు. నిరవధిక సమ్మెకు మద్దతుగా ఆరో రోజు నిరవధిక సమ్మెకు మద్దతుగా విద్యార్థులు తరలివచ్చారు.

# మణుగూరులో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ





**మణుగూరు ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** మణుగూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ కార్డులు అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు పాల్గొని తెదేపా నాయకులకు బూతుల వారిగా నియోజకవర్గంలో గల నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలో రికార్డ్ స్థాయిలో సభ్యత్వలు నమోదు చేపట్టడం జరిగిందని, ప్రజలు చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసం ఉంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల, పట్టణ, గ్రామ, వార్డు స్థాయిలో గల నాయకులందరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీని పండుగ వాతావరణంలో ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలని ఆయన కోరారు. పార్టీ సభ్యత నమోదు తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోకవర్గ నేత వట్టం నారాయణ దొర, మండల నాయకులు మల్లీడి లోకేష్, ఉప్పలపాటి రాంబాబు, రాజా, ముమ్మినేని సత్యనారాయణ, పూర్ణ, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బచ్చల సుమేష్ పొగాకు వెంకటేశ్వర్లు, మల్లయ్య, మహిళా నేతలు కమూరనిషా బేగం, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పెహల్గామ్ ఉగ్రదాడి అమానవీయం

- అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి
- జమ్మూ కాశ్మీర్ ప్రజలకు భారత పౌరసమాజం అండగా ఉంటుంది
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




**కొత్తగూడెం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** జమ్మూ-కాశ్మీర్ పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ ఖండిస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని రామవరం ఆటో అడ్డాలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా ఉగ్రదాడిలో మృతి చెందినవారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద ఛర్యేనని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు. కొద్ది రోజులక్రితం పాక్ ఆర్మిచిఎఫ్ అదేవిధంగా ఉగ్ర లష్కరే తోయిబా చీఫ్ కమాండర్ పరోక్షంగా హెచ్చరించినా కేంద్రం నిర్లక్ష్యం చేయడంవల్ల ఉగ్రదాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఉగ్రదాడి ఇంటిలిజెన్స్ వైఫల్యమా, భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమా కేంద్రమే తేల్చుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చెర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లు, మేడే ఉత్సవాలపై చర్చించారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కంచర్ల జమలయ్య, మర్రి కృష్ణ, జలీల్, శ్రీనివాస్, హాబీబి, రాఫ్య్, ఆనందరావు, జంజర్ల శివ, బాషా, నాగుల్ మీరా, గుబ్బల శ్రీను, యూసుఫ్, జానీ, రవీందర్, సలీం, జిలాని, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ మారణకాండను ఖండిస్తున్నాం

- ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ





**కొత్తగూడెం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో మృతి చెందిన సంఘటన దేశం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని మృతి చెందిన కుటుంబాలకు కొత్తగూడెంముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ప్రగాఢ సానుభూతి తెలిపింది. అనంతరం కొన్ని నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. దేశ ఐక్యత శాంతి పరిరక్షణ ముఖ్యమని ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని నేడు 25న శుక్రవారం నాడు అన్ని మసీదులలో పహల్గం ఉగ్రదాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నయీమ్ ఖురేషి, అబ్దుల్ రబ్ఏ ఎస్ డబ్ల్యూ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఆబిద్ హుస్సేన్, షరీఫ్ భాయ్, సయ్యద్ అన్వర్ అలీ, బాబు జానీ ఖాన్, రామవరం మస్జిద్ అధ్యక్షులు, అంకుష్, ఉస్మాన్, షమీయుద్దీన్, ఎండి జమాల్, ఖాజా ఉస్మాన్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్‌కి ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపు, పలువురు అభినందనలు



**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 24:** ఖమ్మం నగరం నెహ్రూ నగర్ లోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ కి ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపును పొందినట్లు హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ కేసోజ్ భారత్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరంతో పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, నల్గొండ, కృష్ణా జిల్లాలతో పాటు ఉమ్మడి రాష్ట్రంలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్యం అందించామని పేర్కొన్నారు. అందరికీ అతి తక్కువ ఫీజులతో వైద్యం చేసినందుకు యాజమాన్యాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అభినందిస్తూ ఐఎస్ఓ డైరెక్టర్ అభినందనలు తెలిపారని డాక్టర్ భరత్ బాబు తెలిపారు. నాణ్యత నిజాయితీ నిబద్ధత కలిగిన వైద్యులు ఉండడంతో ప్రశాంతికి అరుదైన గౌరవం లభించిందని ఈ సందర్భంగా వైద్యులకు డాక్టర్ భరత్ బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ బసవయ్య చౌదరి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ జీవన్ కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఆలిండియా ట్రైబల్ ఫోరం జిల్లా స్థాయి సదస్సు

### ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ




**గుండాల ఏప్రిల్ 24 నవభూమి:** ఈనెల 25వ తేదీన భద్రాచలం పట్టణంలో ఆదివాసి భవన్ లో జరిగే ఆలిండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) జిల్లాస్థాయి సదస్సును జయప్రదం చేయాలని మండలంలోని యాపలగడ్డ గ్రామంలో జరిగిన గ్రూప్ మీటింగ్లో ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే పాలకులు భారతదేశపు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఆదివాసీల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. కమ్యూనిస్టు విప్లవకారుల పోరాట ఫలితంగా 1/70 యాక్ట్, పిసా చట్టం, 2005 అటవీ హక్కుల చట్టం అమల్లోకి వచ్చిన అవి కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ఆదివాసీల హక్కుల సాధన కొరకు కొమరం భీమ్, బీర్సాముండా, బాటన్న, కోటన్న, లింగన్నల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈనెల 25వ తేదీన భద్రాచలం పట్టణంఆదివాసి భవన్లో జరిగే ఏఐటిఎఫ్ జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరెం రామారావు, అరెం బాబు, పునెం రాములు, అరెం లక్ష్మీనరసు, అరెం నాగయ్య, కల్తీ పగడయ్య, దనసరి రవి తదితరులు పాల్గొన్నారు

## ఆర్.జి-3 ఏరియాలో పర్యటించిన కార్పొరేట్ స్టోర్స్ జి.యం

**రామగిరి, ఏప్రిల్ 24 నవభూమి న్యూస్:** సింగరేణి సంస్థ కార్పొరేట్ స్టోర్స్ విభాగం జనరల్ మేనేజర్ పి.ఎలీషా గురువారం రామగుండం-3 ఏరియాలోని ఓసిపి -1, ఓసిపి-2 ఉపరితల గనులను సందర్శించారు.

రామగుండం-3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకట రమణ, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారు సంబధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టోర్ లలో యంత్రాల విడిభాగాల ప్రక్రియవిధానం, మెటీరియల్ అప్ కీపింగ్ సంబధించిన విషయాలపై చర్చించారు. అనంతరం పిట్ స్టోర్స్ ను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంట్రీ తగించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడిలో మృతులకు ఘన నివాళి

**భద్రాచలం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** స్థానిక టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో స్థానిక నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ భద్రాచలం నందు మొన్న జమ్ము కాశ్మీర్ పహల్గమ్ నందు ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో అశువులు బాసిన 27 మంది చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి, మౌనం పాటించారు, తదనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి పాకిస్తాన్ చర్య పట్ల తీవ్ర నిరసన తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ పాకిస్తాన్ చర్య పిరికిపంద చర్యలని, ఇటువంటి చర్యలకు తగిన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉన్నదని, దాని అనుగుణంగా త్వరలోనే భారత ప్రభుత్వం ధీటైన సమాధానం చెబుతుందని తెలియజేస్తూ. యావత్ ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఈ చర్యను తీవ్రంగా ఖండించాయని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నీటిపారుదల శాఖ కార్యదర్శి మరియు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామల శ్రీనివాస్, సాధిక్ భాష మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇటువంటి పిరికిపంద చర్యలకు పాల్పడితే భారత సైన్యం త్వరలోనే వాళ్ళ పీచం అనచవలసిన సమయం ఆసన్నమైనదని త్వరలో అది జరిగితీరుతుందని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు బాలకృష్ణ హరన్ గాంధీ లింగమూర్తి వెంకటరమణ మల్లికార్జున ప్రసాద్ శాంత కుమారి, గంగరాజు అన్వర్ పాపారావు సత్యనారాయణ తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## సమాజంతో మమేకం కావాలి

- పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువుల సందేశం
- 32 సంవత్సరాల తర్వాత ఆదర్శ ఉపాధ్యాయుల అపూర్వ సమ్మేళనం

**ఖమ్మం నవభూమి ఏప్రిల్ 4:** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం డైట్ లో 32 సంవత్సరాల తర్వాత ఆనాడు చదువుకున్న ఛాత్రోపాధ్యాయులు నేడు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి గురువులతో పాటు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో పనిచేస్తున్నటువంటి పలువురు ఉపాధ్యాయులు హాజరైనారు. డైట్ కళాశాలలో తాము చదువుకున్న మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ పూర్వస్మృతులను గుర్తు చేసుకుంటూ, ఉపాధ్యాయులుగా తాము సాధించిన విజయాలను, వ్యక్తిగత విషయాలను మిత్రులతో పంచుకుంటూ ఉల్లాసంగా గడిపారు. సరస్వతి ప్రార్థనతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమతోపాటు విద్య నభ్యసించి నేడు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న డాక్టర్ కే మల్లేశం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తమకు చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులు కొంతమంది చనిపోగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి సంతాపం ప్రకటించారు. అప్పటి గురువులు ప్రిన్సిపాల్ బాలయ్య,రాంప్రసాద్, రాజేశ్వరరావు, వజ్రయ్య,



సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ, బసవరాజు, విష్ణుమూర్తి ఈ కార్యక్రమంలో హాజరై తమ సందేశాలను వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992 93 లో టిటిసి విద్యను అభ్యసించి నేడు ఆదర్శ ఉపాధ్యాయులుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన ఉపాధ్యాయులందరూ తమ విద్యార్థులే కావడం గర్వకారణంగా ఉందన్నారు.

పేద బడుగు బలహీనవర్గాల ప్రజల పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వస్తున్నందున వారిని తమ పిల్లలుగా భావించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ వారి భావి జీవితానికి చక్కని పునాదులు వేయాలని సూచించారు. అనంతరం బ్యాచ్ విద్యార్థులందరూ తమ గురువు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, భాస్కర్, బైరెడ్డి వెంకటరెడ్డి, హరిత, సుజాత, అంకం శ్రీనివాస్, ఆర్ లక్ష్మణరావు, రాజ నరేష్ జి వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాస్ బుచ్చి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు మండలాన్ని మాఫియా పాలిస్తోంది

- బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం
- అధికారుల వైఫల్యం తీవ్రంగా ఎత్తిచూపిన బిజెపి నాయకులు

**బూర్గంపాడు ఏప్రిల్ 24 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మాఫియాకు అడ్డాగా మారిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. మండలంలోని శాంతి భద్రతలు దెబ్బతింటుండగా, అక్రమ వ్యాపారాలు నిర్భయంగా కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సారపాక గ్రామంలో బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, గంజాయి, ఇసుక, మట్టి అక్రమ రవాణాలు, భూముల కబ్జాలు, గోవుల అక్రమ తరలింపు వంటి అక్రమాలు బాగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. అధికారులు డ్యూటీలపై కాకుండా మాఫియా చేతుల్లో పనిచేస్తున్నారనే అనుమానం కలుగుతోంది. వారిని ప్రశ్నించే వారిపై దాడులు కూడా జరుగుతున్నాయి. ఇది తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది, అని బైరెడ్డి ఘాటుగా హెచ్చరించారు.



మీరు నిద్రపోతే మేం నిద్రపోం. మీరు అడ్డుకోకపోతే మేం అడ్డుకుంటాం. జరగబోయే పరిణామాలకు పూర్తిగా మీరు బాధ్యత వహించాలి, అంటూ అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలిసికట్టుగా పనిచేసి అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాసంపత్తిని రక్షించాల్సిన బాధ్యతను నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు కె. వరప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, కె. శ్రీనివాస్ గౌడ్, చుక్కపల్లి బాలాజీ, బాలు నాయక్, దుప్పటి సురేష్ పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు





**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై అసంతృప్తితో కాంగ్రెస్ ఓటు వేసి గెలిపిస్తే ఈ ప్రభుత్వం కూడా మాటలు తప్ప చేతల్లో కనిపించడం లేదని ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుపేదలు నిరాశకు లోనవుతున్నారని ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్న పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు కానీ రాలేదని కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని అర్హులైన వికలాంగులకు ఒంటరి మహిళలకు వృద్ధులకు పించన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాల్వంచ పట్టణంలో వివిధ కాలనీలలో పారిశుద్ధ్యం , డ్రైనేజీ రోడ్లు కరెంట్ పోల్స్ సమస్యను పరిష్కరించాలని, మిషన్ భగీరథ పైపులు పగిలిపోయి ఎక్కడికి అక్కడ రోడ్లపై నీరు ప్రవహిస్తుందని, వాటిని పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో ప్రజలను సమీకరించి మరిన్ని పోరాటాలని ఉధృతం చేస్తామని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జ్యోతి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ.రవికుమార్, పట్టణ కార్యదర్శి పి. తులసీరామ్, కార్యవర్గ సభ్యులు కే. సత్య,వి.సత్యవాణి టౌన్ కమిటీ సభ్యులు సులోచన, గౌస్య మాధవి వింజ రాములు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 7 కేజీల గంజాయి పట్టివేత

## బజాజ్ పల్సర్ స్వాధీనం- ఇద్దరి అరెస్ట్

**భద్రాచలం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గురువారం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్ర-ఒరిస్సా బోర్డర్ నుంచి భద్రాచలం మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ భద్రాచలం లోని కూనవరం రోడ్డు లో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా గుర్తించి గంజాయిని తూకం వేయగా ఏడు కేజీలు ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. గంజాయి తో పాటు బజాజ్ పల్సర్ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న గంజాయి విలువ రూ. 3.5 లక్షలు గా ఉంటుందని వారు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది హాబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, శ్రావణి, పార్ధసారథి, రమేష్ పాల్గొన్నారు



# కాశ్మీర్ ఉగ్రవాద దాడులను ఖండించండి

■ సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం



**భద్రాచలం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండించాలని కోరుతూ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బందారు శరత్ బాబులు మాట్లాడుతూ కాశ్మీర్లో ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైన చర్యని దీన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని,ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఉగ్రవాద దాడిలో కాశ్మీర్ లోని పర్యాటకులు 27 మంది మృతి చెందారని మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. మతం పేరుతో ఉగ్రవాద దాడులకు పాల్పడే వారిని క్షమించరాదని కఠినంగా శిక్షించాలని అన్నారు. జరిగిన సంఘటనకు కొంతమంది మతోన్మాదులు మతం రంగు పులిమి ప్రజల మధ్య ఐక్యతను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఉగ్రవాదులను అడ్డుకొని తమ ప్రాణాలను అర్పించిన యువకుడు ముస్లిం అని చనిపోయిన వారిలో హిందువులతోపాటు క్రైస్తవులు ముస్లింలు కూడా ఉన్నారని వారందరూ భారతీయులు అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలని అన్నారు. ఏ మత ఉన్మాదమైన దేశానికి ప్రపంచానికి ప్రమాదమని వారు పేర్కొన్నారు. సంఘటన జరిగిన ప్రాంతంలో మిలటరీ బలగాలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. కేంద్ర నిఘా సంస్థలు ఉగ్రవాద దాడులు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించిన ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం సరైనది కాదు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కోరాడ శ్రీనివాస్ కనక శ్రీ,స్. డి ఫిరోజ్, డి రాఘవయ్య, సిహెచ్ మాధవరావు, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

■ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

■ జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతరనిగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులు జిల్లాలో 50 శాతం పైగా అటవీ భూములు ఉన్నాయని, అడవిని నమ్ముకుని ఉన్న ఆదివాసి గిరిజనులకు అభివృద్ధి చెందేలా ఇప్ప, కరక్కాయ, వెలగా, ఉసిరి మరియు చింత మొక్కలను విస్తృతంగా నాటేలా అవగాహన చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి రక్తం అవసరమవుతుందని, కాబట్టి పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శరత్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కరంచంద్, ఎక్సైజ్ సీఐ జానయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# పంట చేనులో నిప్పు అంటుకొని రైతు మృతి

**ఖమ్మం నవభూమి ఏప్రిల్ 24-** పిండి ప్రోలు గ్రామంలో ఓ రైతు తాను వేసిన మొక్కజొన్న కట్టెను నిప్పు పెట్టి కాలుస్తుండగా తనకు అంటుకొని మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఖిలారు వెంకయ్య 62 తన వ్యవసాయ భూమిని గత సంవత్సరం కౌలుకు ఇవ్వగా ఈ సంవత్సరం అతను కౌలుకు తీసుకోనని చెప్పడంతో మొక్కజొన్న కట్టను నిప్పు పెట్టి కాలుస్తుండగా పక్కనే ఉన్న మిరప తోటకు మంటలు వ్యాపించడంతో వాటిని చల్లార్చి క్రమంలో మంటలు రైతు వెంకయ్యకు అంటుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో వెళ్లి గృహదేహాన్ని పోస్టుమార్టం నిర్మితం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు



రైతు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అనుముకున్నాయి కిలారు వెంకయ్యకు ముగ్గురు కూతుళ్లు గత మూడు సంవత్సరాల క్రితం భార్య మృతి చెందిందని బంధువులు తెలిపారు

# అంగవైకల్య కుటుంబానికి చేయూత ఆపన్న హస్తం



**బూర్గంపాడు ఏప్రిల్ 24 నవభూమి:** పుట్టుకతో అంగవైకల్యంతో బాధపడుతున్న దుమ్ముగూడెం మండలం పర్ణ శాల గ్రామపంచాయతీ పెద్ద బండి రేవు గ్రామానికి చెందిన సోయం రాము అనే వికలాంగుడికి గురువారం బుర్గంపాడు మండలం మోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయం తో ఆపన్న హస్తం అందించారు. అంగవైకల్యంతో బాధపడుతున్న రాము తల్లి సావిత్రి అనారోగ్యంతో మరణించి తండ్రి సత్యం కరోనా సమయంలో మరణించడంతో తొడబుట్టిన అక్క సమ్మక్క అన్ని తానే ఆలనా పాలన చూసుకుంటుందని అలాంటి కుటుంబం కేవలం అంగవైకల్యంతో బాధపడుతున్న రాము కు నెల నెల వచ్చే పింఛన్ పైనే జీవనం సాగిస్తుండగా ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో చైయూత ట్రస్ట్ దృష్టికి రాగానే ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు.

**చేయూత ట్రస్ట్ సేవలు అభినందనీయం**

బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్టు విద్య వైద్య రంగాలను ఎంచుకొని నిరుపేదలకు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు సాగటం తమ మండలమే కాకుండా ఇతర మండలాలు జిల్లాల వరకు వారి సహాయ సహకారాలు అభాగ్యులకు అందించేదాంట్లో చేస్తున్న సేవలకు అభినందనీయమని దుమ్ముగూడెం మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ అన్నారు. అంగవైకల్యంతో బాధపడుతున్న రాముని చూసి ఆయన చలించి పోయారు. చేయూత ట్రస్టు మంచి టీం తో పనిచేస్తుందని మంచి కార్యక్రమాలు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చేయూత ట్రస్ట్ లాగే అంగవైకల్యంతో బాధపడుతున్న కుటుంబాన్ని మరి కొంతమంది దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి , గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గాది నర్సిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు సాయిబాబా,కె వి సార్,శనగ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ నిరసన ర్యాలీ వాయిదా



**కొత్తగూడెం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** ఉర్దూఘర్ లో గురువారం ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో కోర్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఉమర్ యాజ్దని అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. పహల్గమ్ ఉగ్రదాడిపై ఆల్ ఇండియా ముస్లిం లా బోర్డు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఇలాంటి విషాద సమయంలో వక్ఫ్ బిల్లుపై దేశవ్యాప్తంగా చేస్తున్న నిరసనలను కొద్దిరోజులు ఆపాలని ముస్లిం సమాజానికి తెలియజేశారు. పరిస్థితిని బట్టి ఆలిండియా ముస్లిం లా బోర్డు తేదీని ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సమావేశం కార్యక్రమంలో జేఏసీ కోర్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఉమర్ యజ్దని, రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, జేఏసీ కో కన్వీనర్లు సయ్యద్ అన్వర్ అలీ, ఏడబ్ల్యూఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, మహమ్మద్ అయుబ్, మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్,అబ్దుల్ రబ్, ఆబిద్ హుస్సేన్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీం పాషా, మహమ్మద్ జావేద్, తదితరులు పాల్గొన్నారు.

# లింగాల వెంకన్న ప్రత్యేక చొరవ ఫలితమే

- ఇల్లెందులో ఆరోగ్య మహాసభలు విజయవంతం
- వెంకన్నను ఘనంగా సన్మానించిన ముఖ్య అతిథులు
- వక్తల సందేశాలతో కొందరి ఆరోగ్యం బాగైనా సంతోషిస్తా
- ఆకు పంక్చర్ డాక్టర్ లింగాల వెంకన్న





**ఇల్లెందు ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం హైదరాబాద్ వారి పిలుపు మేరకు ప్రకృతి ఆరోగ్య కేంద్రం ఇల్లందు ఆధ్వర్యంలో ఈనెల 23న జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభలు సీనియర్ జర్నలిస్ట్, ఆకు పంక్షర్ డాక్టర్ లింగాల వెంకన్న ప్రత్యేక చొరవ ఫలితమే అని పలువురు వక్తలు కొనియాడారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రజాకవి, కాళోజీ నారాయణరావు అవార్డు గ్రహీత జయరాజ్, పలువురు ప్రకృతి వైద్యులు, ప్రముఖులు పాల్గొని వెంకన్న ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి, స్వచ్ఛందంగా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు ఆరోగ్య మహాసభలను నిర్వహించిన లింగాల వెంకన్న ను ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. వక్తల సందేశాలతో కొందరి ఆరోగ్యం బాగైనా సంతోషిస్తానని లింగాల వెంకన్న అన్నారు. ప్రజల ఆరోగ్యం – పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అనేక అంశాలలో ప్రజలలో అవగాహన కలిగించడం కోసం స్వచ్ఛందంగా ఆరోగ్య మహాసభలు నిర్వహించడం విశేషం. ఇల్లెందు పట్టణంలోని అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. డిఎస్పీ చంద్రభాను, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, హైదరాబాద్ కు చెందిన పారంపర వైద్యులు సింహాచల లక్ష్మణ స్వామి, హన్మకొండ నుండి సీనియర్ ఆకు పంక్షర్ వైద్యులు డాక్టర్ టి. అనిల్, ఇల్లెందులో ప్రముఖ రావూస్ హాస్పిటల్ డాక్టర్ డి. రవి కుమార్, ఇల్లెందు ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ సాయి చరిష్మా, ప్రముఖ నేచురోపతి డాక్టర్లు టి.వెంకన్న, జి.సుగుణారావు, పిసివి స్వామి తదితరులు హాజరైన వారికి ఉచితంగా ప్రజలకు ఉపయోగపడే వైద్య సలహాలు ఇచ్చారు. ప్రకృతి ప్రేమికులు మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్ లు పాల్గొన్నారు. ప్రకృతి అభిమాని దాట్ల వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన మొక్కల ప్రదర్శన సభికులను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తంగా ఇల్లెందులో జరిగిన ఆరోగ్య మహాసభలు విజయవంతం అయ్యాయని చెప్పవచ్చు

# భూ భారతి చట్టం పేద రైతుల చుట్టం

- భూ భారతి చట్టం రైతుల హక్కులను కాపాడే చట్టం
- గత ప్రభుత్వం భూస్వాముల కోసమే ధరణి తెచ్చింది
- ధరణి ద్వారా భూస్వాములకు తప్ప రైతులకు న్యాయం జరగలేదు
- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**కలపల్లి ఏప్రిల్ 20 24 నవభూమి:** ములకలపల్లి మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ తో కలిసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు రైతులకు వివరించారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ. ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని,వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తాలేత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. ధరణి వల్ల పేద రైతులకు న్యాయం జరగలేదని,కేవలం భూస్వాములకే లాభం జరిగిందని తెలిపారు. ఇప్పుడు పేద రైతులకు న్యాయం జరిగే విధంగా అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18 లక్షల ఎకరాలకు సంబందించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. భూ విస్తీర్ణంలో మార్పులు,మిస్సింగ్ సర్వే నంబర్,సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్‌డేట్ చేయనున్నట్లు చెప్పారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా పొందవచ్చు అని అన్నారు. జూన్ 2 నుండి ఆన్ లైన్ లో భూభారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో,తహసీల్దార్ గుడ్ల పుల్లారావు,ఎంపీడీఓ రేవతి,ఏడిఏ రవి కుమార్, ఏవో అరుణ్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,గ్రామ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం నశించాలి.. కాశ్మీర్ మరణ కాండను ఖండిస్తున్నాం

### ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ

### కొత్తగూడెం జేఏసీ




**కొత్తగూడెం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** ఉర్ధ్దాఘర్ జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో మృతి చెందిన సంఘటన దేశం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం కొన్ని నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. దేశ ఐక్యత శాంతి పరిరక్షణ ముఖ్యమని ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని శుక్రవారం అన్ని మసీదులలో పహాల్గం ఉగ్రదాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నయీమ్ ఖురేషి, అబ్దుల్ రబ్, ఏ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఆబిద్ హుస్సేన్, షరీఫ్ భాయ్, సయ్యద్ అన్వర్ అలీ, బాబు జానీ ఖాన్, రామవరం మస్జిద్ అధ్యక్షులు, అంకుష్, ఉస్మాన్, షమీయుద్దీన్, ఎండి జమాల్,ఖాజా ఉస్మాన్, హమీద్, పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న ఎండలు.. తెలంగాణలో ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్



**హైదరాబాద్, ఏప్రిల్ 24 నవభూమి :** తెలంగాణలో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. పగటి పూట ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. వేడి గాడ్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు భగ భగ మండిపోతున్నాడు. ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే ఎండ వేడిమికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయిపోతున్న పరిస్థితి. ఇదిలా ఉండగా.. అధిక ఎండలు, వడగాలులు నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేశారు. భానుడు భగభగలతో తెలంగాణ నిప్పుల కొలిమిలా మారింది. ఉదయం 9 గంటల నుంచే సూర్యుడు ఠారెత్తిస్తున్నాడు. అయితే ఈరోజు, రేపు (శుక్రవారం) ఉష్ణోగ్రతలు, వడ గాలులు మరింత పెరగనున్నాయి.

ఈ క్రమంలో ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ అయ్యాయి. ఈరోజు 11 జిల్లాలకు రెడ్ అలర్ట్, 19 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఈరోజు ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయ్యాయి. ఈ జిల్లాలో 44 నుంచి 45 డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు మినహా రాష్ట్రమంతా ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది.

రాత్రి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలు జారీ అయ్యాయి. వడదెబ్బ మరణాలు మరింతగా పెరిగే ఛాన్స్ ఉందని.. అవసరం ఉంటేనే ప్రజలు బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.

# మేడే సాక్షిగా సమస్యల పరిష్కారంకో ప్రతినబూనుదాం

- సింగరేణి పరిరక్షణకు కార్మికవర్గం ఒక్కటవ్వాలి
- బొగ్గుగనులు, కార్మిక క్షేత్రాల్లో మేడేను ఘనంగా నిర్వహించాలి
- వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, జి వీరాస్వామి



**కొత్తగూడెం ఏప్రిల్ 24 నవభూమి ప్రతినిధి:** ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సాక్షిగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారంకోసం, కార్మికుల హక్కుల పరిరక్షణకోసం పోరాడతామని ప్రతినబూనాల్సిన అవసరం ఏర్పడిందని, భవిష్యత్తులో జరుగబోయే పోరాటాలకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్రకమిటీ కార్యదర్శి వంగవెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి పిలుపునిచ్చారు. 139వ మేడే సందర్భంగా యూనియన్ ప్రచురించిన డిమాండ్ల పోస్టర్ గురువారం ఏఐటీయూసీ కార్యాలయం శేషగిరిభవంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన బొగ్గుగనుల ప్రారంభించాల్సిన అవసరం ఉందని, బొగ్గు వెలికితీత పనుల్లో ప్రేవేటి కార్మికులను నియమించే విధానాన్ని యూనియన్ వ్యతిరేకిస్తుందన్నారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల సవరణ, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 40వేల కోట్లను తక్షణమే తిరిగి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో మేడేను జరపాలని, బొగ్గుగనుల, ఉపరితల విభాగాల్లో మేడే జెండాలను ఆవిష్కరించాలను కోరారు. సమావేశంలో నాయకులు ఎస్వీ రమణమూర్తి, మల్లయ్య, రాజేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రామగిరి, ఏప్రిల్ 24 నవభూమి న్యూస్:** వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులను సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. వరంగల్ మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ చెలింపులు ఎక్కడైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఉన్న పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయము, ఇతర కార్యాలయాలు, అనువైన చోటికి తరలించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి త్వరగా అందించాలని అధికారులకు తెలిపారు. పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకి తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్‌కు బుద్ధి చెప్పాలి



**భువనగిరి టౌన్, ఏప్రిల్ 23 :** దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు కేంద్ర ప్రభుత్వం బుద్ధి చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్ అన్నారు. జమ్మూకాశ్మీర్ పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళిగా బుధవారం రాత్రి భువనగిరిలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా కుహనా సెక్యులర్ వాదులు కళ్లు తెరిచి నిజమైన టెర్రరిస్టులను గుర్తించాలన్నారు. మృతులకు నివాళులు అర్పించి పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ మాయ దశరథ, చందా మహేందర్‌గుప్త, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, కె.మల్లిఖార్జున్, బూరుగు మణికంఠ, మంగు నర్సింహారావు, భట్టు క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

**పహల్‌గామ్ దాడి హేయమైన చర్య : కాంగ్రెస్**

పహల్‌గామ్ దాడి హేయమైన చర్య అని మునిసిపల్ మాజీ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్ అన్నారు. దాడిని నిరసిస్తూ బుధవారం రాత్రి భువనగిరిలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో వారు మాట్లాడారు. ఉగ్రవాదాన్ని నియంత్రించాలని, బాధితుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. మృతులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పిట్టల బాల్‌రాజ్, సామల రవీందర్, చప్పిడి శిరీష, గుర్రాల శ్రీనివాస్, తాడూరి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధిలో అవకతవకలు, ప్రభుత్వం సీరియస్

**రంగారెడ్డి జిల్లా:** ముఖ్యమంత్రి సహాయ నిధిలో అవకతవకలకు పాల్పడినట్లు తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. దీంతో వెంటనే వైద్యశాఖకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో వైద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగి ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి సారించారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించి తప్పుడు బిల్లులతో అవకతవకలకు పాల్పడిన హాస్పిటళ్లను జిల్లా వైద్యాధికారులు సీజ్ చేశారు. సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎంవీ ఇందిరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా వద్ద గల హిరణ్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులను అధికారులు సీజ్ చేశారు. ఈ ఆస్పత్రులను నిర్వహిస్తున్న యాజమాన్యం గత కొంతకాలంగా ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించి తప్పుడు బిల్లులతో అవకతవకులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో వైద్యశాఖ ఈ అంశంపై విచారణ చేపట్టింది.